వృత్తి ప్రకారం శిక్షయిప్పించి మావంతు వచ్చిన

ఋవంటి పాలం మాంపేర కయి కోలు కట్టించేలాగు

న ఆజ్ఞ దయ చేయించవలెను.

యీ అర్జీ తమరు ఋదువ చిత్తగించి న్యా

యం చేయించి నా సంతోషిస్తాము లేని యెడల దివి

జన్ సబు మేజస్ట్రేటు వారికి రిపతు చెయిస్తే న్యా

యం దొరుకుతుంది గనుక విన్నపం వ్రాసుకున్నాను

దివ్యచిత్తానకు తేవలెను. ది 10 మే - ఆనగాలెక్కు

వృప్పుల తిరుపతయ్య నిశాని.

ఆలూరి తోటయ్య నిశాని.

No. 64.

మహారాజశ్రీ - యోష్ - పెంచ్ - గ్రే

జంటరు యిస్పెయురు విజయంకునగ

రంజమీరాంక దారు స్పెశి మహాల్ యే

జంటు దొరవారి సముఖానకు

నెల్లమక్కులు తాగర్ యిలాకా పటు పెత్తుకే తు గ్రామము జరాయితీ రహితు అయిన గొత్తి న సదురు నాయుడు అనేక సలాములు చేసి వ్రాసుకున్న అర్జీ విన్నపములు.

మజకూరు గ్రామంలో సాలాబాదుగా ౨౧।౪ం భూమి దున్నుకునే వాళ్లకి దర్మిలాంవగ్రాః ఫసలి సఖ్ఖములో కుందకం తాలూకు రు- ౨౪. నాకు తక్షింప్సి షత్తున సంతకములు చేయించినారు సదరు భూమిలో నేను ఉకుసాను చేతను సఖ్ఖం కంటే యెక్కువ పెట్టలేకపోయినాను నాలుగు వాయిదాలు పయికం చెల్లించినాను యిప్పుడు నావద్ద అయివజు లేదు సర్కారు వారు పయికం పుచ్చుకునే యు

కల పశువులు త్రయ పరచి చెల్లించ వలెను కాని మరి

ఏమి విషయమయిన ఆధారం లేదు యేలినవారు

నేను వ్రాసుకున్న వాంక్కతు చిత్తగింపు న్యాయం

దయ చేయించ వలెనని ప్రార్థిస్తూ వున్నాను.

చిత్తగించవలెను.

౧౮౫౦ సంవత్సరం ౧౧ మార్చి.

వకురు నాయుడు నిశాని.

No. 65,

మహారాజశ్రీ-యఫ్-పెంబ్రీ-త్రో

జియురు యిస్పెక్టరు విజయ నగరం

జమాన్దారి స్పెశియాల్ యేజంటు

దొరగారి సముఖానకు

పెదగాడి తాకా యిలాకా వేపగుంటజరా

యితీ కహింతులు అయ్ము ముద్ది అప్పాయు-సా

లాపు అప్పాయు వగయిరా దయాంనేలు చేసుకు

న్న అర్జీ విన్నపములు ఏమంటే - - -

మజుకూరు గ్రామానకు పెట్టు పల్లాలుగా డా వుండి వున్నవి అయితే పూర్వమందు పల్లపు భూములకు వక చెరువు వల్ల నీటి ఆధారం వుండి గ్రామం తుందరంగా వుండకుండా వున్నందున ప్రతి సాలుసూ సర్కారు సొమ్ము బేబాకుగా చెల్లించి అవి భిన్నంగా పిల్లలు మేము వుండేవారము. దరిమిల్లాను సదరు నీటి ఆధారమయిన వాటికి యేసాలున యేప్రభువులు మరమ్మతు చేయించనందున. శికస్తు అయిపోయినది- వాటి కింద వుండే పల్లపు భూములు అప్పటి కాలప్రుబితము కొద్ది మెట్ట వ్యవసాయముల కింద పెట్టి సాగుబడి చేసుకుంటే ఫలితంలోకి రాకపోవడమున్ను సర్కారుకు మేముకట్టే సొమ్ముకు అయివజు లేక పోవడం వల్లనున్ను కష్టం సంభవిస్తూ వున్నది. బహాలు శ్రమపడి చుట్టుపట్ల వుండే పర్వతముల యొక్క కర్రలు అమ్ముకొని అందువల్ల సర్కారు సొమ్ము చెల్లకట్టుకొని యేకాలానుకు అయినా

దేశము పాలనచేసేవారు విజయం చేస్తే మా యొక్క
కష్ట సుఖములు అగుపర్చుకోవలెనని నిరీక్షిస్తూ
వున్నాము - యిది వరకు లోగడ రాజ్య అధికా
రులు తమలాగు న్యాయం అంతు చేయించి తరువాతు
లను సంరక్షణా చేయుకపోవుటవల్ల యే ప్రభువుల
తోను చెప్పుకోలేము యిప్పుడు యేలినవారి చేత మ
నవి వ్రాసుకునేది యేమంటే నవరు గ్రామానకు
వుండబడ్డ పల్లపు భూమికి నీటి ఆధారం కలుగ
చేసిన యుజల గ్రామం కుంటకం పడకుండా వుండడ
ముకున్ను చేపము మాను బరిగా వుండడముకున్ను
కారణమవుతుంది లేనిపక్షముకు జీవించి వుండలేము
- నవరు పిల్లలమయిన మాయందు కటాక్షించి న
దరు నీటి ఆధారం మరమ్మతు చేయించి రక్షించినా
సరే లేక యీ గ్రామం యిలాగే తప్పించి యేలి
నవారి సమస్థానంలో మరి యే గ్రామంతో నయి
నా మాకు యియ్యవలసింది మెట్ట పల్లాలు దయ
చేయించి మా రవాతాంగం నిలప గలందులకు

కోరుకుంటాము లేని పక్షమునకు పసరం పెంచుర్రా అమ్ముకుని పిల్లలు మేము లేచి వెళ్లి పోతూ వున్నాము. తాంబత్తి ధియాం సంగతి చిత్తానకు జారిదారు ని మిత్తము మనవి వ్రాసుకున్నాము. దిక్కుచిత్తానకు. తేవలెను

౧౮౫౦ సంయు మాంచి నెలది ౬.

౧ నిశాని అప్పాయు.

౧ నిశాని బల్లి అప్పాయు.

౧ నిశాని దర్మాయు.

౧ నిశాని వెంకాయు.

౧ నిశాని రాముడు.

No. 66.

౦యి॥ ఆ॥ రామచంద్ర తహశీల్

దారు తాలూకే వుదయగిరి జిల్లే

నెల్లూరుగారి సముఖానకు ॥చాం॥చాం॥

నీతాలూకాం యిలాకాం కొండ్ర గ్రామము

ల పెద్ద కాపులు పొంచ్చు ఖాంబుసాంగు బది వేశి

అందుకు శిస్తు తప్పిగా చెల్లిస్తున్నారని పాంజూంతి
షిర్వాదులు వచ్చినందున సదరహి భూమిని సర్కా
రు కాయిదా ప్రకారం పయిమాయిషీచేసి. త
తిమ్మా రయితులు తేప్రకారం శిస్తు కట్టుతున్నా
రో అదే ప్రకారం ఆశిస్తు వారివద్ద వసూలు
చేస్తూ వచ్చేది- మరిన్ని సదరహి పెద్దకాపులు
తమ భూములున్ను పాయకారి రయితులగుం
డా దున్నించుకుండారనిన్ని తెలియ వచ్చినందు
న ఆజ్ఞారయితుల వల్ల తమభూములను దున్నిం
చుకోవలశిన పని లేదనిన్ని తాము స్వతవరిగాన
యినా దున్న వలశినది లేక తమ పనివాండ్లను పె
ట్టి దున్నించ వలశినదని వారికి తాకీదు చేసేది-
రయితులగుండానే దున్నించే పక్షముకు ధాన్యా
ము యిమాంవత్తు సర్కారుకే దాఖల్ చేసుకోవలశ్నది.
తెలిశేది-...

ఆన. 1861 సంవత్సరం జూనునెల 6వి.

ఆర్. ఏ. రాబర్ట్సన్---

No. 67.

మహరాజ రాజశ్రీ- ఆర్- ఈసు-

రాబరట్సన్- యిస్క్వైర్ కలెక్టరు జిల్లె

నెల్లూరుగారి సముఖానకు-

జిల్లె మజుకూరులోచేరిన గూడూరు తాలూకా యిలాకా పిడూరి సముతుపెద్దకాపు అయ్యనారాయణారెడ్డి వ్రాసుకున్న అర్జీ దాస్తు...

సన్- 1855 సంవత్సరం వరకు నేను ఆమాన భూములకున్నతూ వుంటిని- మేనెల- 20 తారీఖున నేను తమపేరట వ్రాసుకున్న అర్జీ వివరములు జాహీరు ఆయి వుండవచ్చును- అందుకు జవాబు దయచేయించలేదు యిప్పుడు మంచి వర్షములు కురిసి సాగుబడి చేసే దినములు అయినందున సాగుబడి వృద్ధిచేసి సర్కారువారి దయకు పాత్రుడు కావలెనని ఆ తాలూకా తహసిల్దారున్ని ఆగ్రామమునసు యిజారాకు యి

ప్పించిపెట్టేనని అడిగితే అగ్రహారములకు భారీ పేరు
మీద కిస్తీలిచ్చి పెరుకు పయిరు పెట్టితే సర్కారుకుగా
నా నష్టం కలుగుతున్నదనిన్ని యెంచి నాకు అగ్రహారం
యిచ్చారాదని యిప్పించలేదు. తానున్న అగ్రహా
రములలో పెరుకు పయిరు వేయించవద్దు మనకు యిం
తమాత్రమునైన్ని చెప్పరానందు చేయించలేదు. గనుక
నన్ను తన సముఖములోకి వచ్చేటట్టు హుకుం
అయిన శిక్షకుండు గ్రామ యీనావత్తు అపహారాలు
మనవి చేసుకుంటున్నాను. నేను కదీం రయితును నా
కు దయ చేయించిన యెడల మొంతుబరు జామీన్
యిప్పించి సర్కారు రూకలు చెల్లించి నేను జీవన
ము చేసుకుంటున్నాను. యీ యీనావత్తు సంగ
తులు విచారించి ముందు నేను నడుచుకోవడముకు
చిత్తానుసారం ఆజ్ఞ దయ చేయించవలెనని వేడు
కుంటున్నాను.

౧౮౬౪ సం॥ ఆగష్టు ౨౯తి నారాయణరెడ్డి వ్రాలు.

No. 68.

బళ్లారి జిల్లా కలెక్టరు గారైన

పెంతిపె దొరగారి సముఖానకు-

రాయదుర్గం తాలూకు యిన్ చార్జితహ

శీల్దారు వెంకట్రావు వ్రాసుకున్న అర్జీ యేమనగా

తాలూకు మజుకూరు గ్రామాదులలో వ్యం

డబడే చింతచెట్లు మామిడిచెట్లు వగయిరా ఫలవృ

క్షముల ౧౨౭౫ ఫసలీ దరఖాస్తును యీనెల

౨౫ తేదిన రాయదుర్గంలో పేరాప్రాంతి మీద

జరిగించి, వెనకటి సంవత్సరం చేరీజు మీదనిగా వ్యం

చి రయూలం వేలయించి వలశినదిగా సొదరు వేయిం

చిన యీనెల ౭ తేది ౧౭౨ నెంబరు హుకుం చేరి.

శిరసావహించినాను హుకుం ప్రకారం యీసం

గతి అందరికి తెలియ చేసేదిగా రివిన్యూ యిన్

స్పెక్టర్లకున్ను గ్రామస్థులకున్ను అఖితమూ

లముగా తెలియచేశినాను. యిదిగాక యీనె

ల ౭ తేదీ డిస్ట్రిక్టు మజుకూరు గెజటీలో తాలూ

తు మజుకూరు ఫలవృక్షములపైని రాయదుర్గం
కుల్లాపురం అనేగ్రామాల పెట్లను వచ్చేనెల
౧౫తేదిన దరఖాస్తు అవుతూవున్నదని ప్రశిద్ధ
పడి వున్నది. కాగా వచ్చే వారమందు ప్రశిద్ధపడే
గెజటిలో తక్కినగ్రామాల ఫలవృక్షములను కూ
డా పైన చెప్పిన కాలమందు దరఖాస్తు చేయిం
చ బడుతూ వున్నదని ప్రశిద్ధ పరచేటట్లు శెలవు
అయిన యిరుతల దరఖాస్తు చెయ్యడానకు విస్తా
రం జనం చేరడానకు సదుపాయంగా వుండున
ని మనవి చేశినాను. చిత్తగించవలెను -

ది ౧౨ శెప్టెంబరు ౧౮౬౫సం॥ తమ విధేయుడు

వెంకటరావు

No. 69.

బళ్లారి జిల్లా కలెక్టరు వారగు వార్
త్రై దొరవారి సముఖానకు.

గుత్తి తాలూకా ఇ॥ తహశీల్దారు చిత్తం

బల మొదల్యార్ వ్రాసుకున్న అర్జీ-

దిమ్మగుడి జాగాయితీ రయితు అయ్యవాను మన్న అనేవాడు తనవల్ల వెళ్లుబడి అయ్యు శేత మ్మ యినాం క్విట్‌రెంటు సమ్మంధం- ౬-౧౨-౦- కరణాంవల్ల అక్రమంగా వసూలు అయ్యు విషయ ములో విచారణా జరిగి సదరహీ అయివజు వాపసు యివ్వ వలశినదిగా డిప్యుటీ కలెక్టరుగారు వుత్తర్వు చేశి వుండిన్ని అలాగున సదరీ అయివజు తనకు యివ్వలేదని డిప్యుటీ కలెక్టరువద్ద ఫిర్యాదు అర్జీ యిచ్చుకున్నందుకు జాస్తైలాతేది. డిప్యుటీ కలెక్టరు హుకుం సాదరు చేశి వుండేటం దుక జవాబు మనివి చేసేది యేమంటే-

నేను ఫిర్యాదు దారుక్షిర్తి తలబు చేయుగా వాడు పోతే అయినట్టు తెలశినందున ఫిర్యాది అన్న అయిన గిరియప్ప అనేవాడున్ను ప్రతివాదులున్ను హాజరయి యీసంగతిలో కావలశిన విషయములు అన్నరు యివ్వగలందులకు తిరి

గి వారికి సమ్మను చేయించినాను- అయితే వారు యెవరున్ను హుకుం ప్రకారం హాజరు కాలేదు గాని యీ విషయములో వారు రాజీ పడ్డట్టు గ్రామస్థుల వల్ల తెలిశినది గనుక యీ సంగతి తెలియ చేసుకొన్నాను- దివ్యచిత్తానకు తేవలెను-

30 నవంబరు-1865 సం॥

చితంబర మొదలార్యరు--

No. 70.

మహారాజశ్రీ మచిలిపట్టము జిల్లా

హెడ్డు కలెక్టరు దొరవారి సముఖానకు-

యేలూరు తాలూకాలో చేరిన మ॥ చాటు పర్రు గ్రామం కాపరస్తులయిన ధనుగరు పట్టాపంచల నాగాయి మక్కిలి వినయ పూర్వకముగా వ్రాసుకున్న విజ్ఞాపనం అర్జీ యేమంటే...

మ॥ మజుకూరులో యిది వరకు అయిదారు పురుషాంతములనుంచి పరంపరా కాపురం

గా వుంటూ వున్నాము. మావల్ల సర్కారువా
రికి జరిగే పనులనగా మూర్ల వశాత్తు కుంఫిణీ
వారి తాలూకు పటాలములు మొదలయ్యేవి సదర
హీ యేలూరు ముకాంకున్ను విజయం చేసినప్పుడల్లా
నాగౌర్ల మండలలో సర్కారు వారు సదరు పటా
లముల దొరలు వగైరాలకు గాను కోరిన గాత్రా
లను యేమి- పాలు- వెన్న- మాంగడ- యీ వస్తువులు
సరఫరా చెయ్యడముకున్ను సదరహీ వస్తువులకు
తాలూకే మజుకూరు తహాశ్శీలుదారుగారు ధర
ప్రకారం నిర్ణయించి యిప్పించిన రూపాయీలు
గ్రామస్తుల ద్వారా పుచ్చుకుంటూ సర్కారుపను
లప్పట్ల బహు జాగ్రతగా వుంటూ వున్నాను యిట్లా
వుండగా షుమారు నాలుగు మాసముల క్రిందట శ్రీ
రంగపట్టం నుంచి గంజాముకు ఫెత్తేస్సా జర్లపటా
లం సదరహీ యేలూరిలో ముకాం చేశినప్పుడు సద
రు ప్రకారం అన్నిన్ని జాగ్రత పరచినాను- అందుకు
గ్రాయర్జు బాజారే ధర ప్రకారం పయికం మజుకూరి వ

రములు కాపులు మారిపత్తు యిచ్చి వున్నారు.
సదరహీ గ్రామస్తులు యీ పయిరం నాకు యివ్వ
క తమరు నాకేమో సహాయం చేస్తునామని లంచం
కింద యీ రుపా- ఆరువ్వర చెల్లు పెట్టుకుని నాకు
యివ్వక తంటాలు పెట్టుతున్నారు గనుక ఖావం
దులు నా అర్జీ సాకల్యంగా చిత్తగించి గ్రామ
స్తులు తరబు చేసుకొన్న సదరహీ పయిరము నా
కు యిప్పించేలాగున తాలూకే మజకూరు తహ
శీలుదారు గారి పేర తక్షణం హుకుం దయచే
య్యించ గలందులకు కోరుతాను దివ్య చిత్తానకు
తేవలెను. యిది పదివేల విన్నపములు- యిందులత
ప్పులు క్షమించవలెను.

౧౮౫౫ సం॥ } ధనుగురు పఠాపంచల నాగాయ చేవాలూ
జనవరి ౧ తేది. }

No. 71.

మహారాజశ్రీ యఫ్. హెంస్రి- శ్రా
జియరు యస్క్వయరు విజయన
గరం సమస్థానం స్పెశియాల్ యేజం
టు దొరవారి సముఖానకు-

విజయ నగరం తాలూకా యిలాకా సెర్విషుల్ కాపరస్తులైన భైరెడ్డి పాపి నాయుడు వ్రాయించు దాఖలు చేశిన దరఖాస్తు...

మజుమూరు గ్రామం దరినివున్న యేరు వస్తె నప్పుడు యివతల వడ్డునుంచి అవతలకువున్న అవతల నుంచి యివతలకువున్న ప్రజలను నడపగలందులకు మా అలాగను మజుమూరు ముస్తాజరుల్ యిదివరకు సాలు గకి రు- 3 చొ౹౹ నడపేవాండ్లచేత అక్రమంగా వుచ్చు కుంటూ వున్నారు- యీ నడపడంవల్ల వచ్చేమూలిన ది పినవాండ్లకు చెందవలశినది-

రేవు సర్కారు వారికి దాఖలు కావలశినది. గాని ముస్తాజరుల్ వుచ్చుకోవడం క్రమంకానం-

దున నేను మనవి చేసుకునేది యేమంటే- సాలు ౧౩-
ర్పు-౩- బాకీపున ముస్తాజరు పుచ్చుకునే-కూలి దరి
మెనాకు ముస్తాజరు రాకుండా చేయించ వలశినదన్ని
సర్కారువారు సదరహి కూలిలచేత సావీనా రు-౩.
బాప్పున యిందుకై పుచ్చుకోవడం శిద్ధాంతం చేశి
న యెడల సర్కారుకే చెంద వలశినది. గాని ముస్తా
జిరుకు చేరడం క్రమంకాదు గనుక సావీనా రు-౩ బాపు
కీలు మొదలుకొని ఆరు సంవత్సరములకు రు. ౧౮-
లకు గాను కవులు దయచేయించిన యెడల తమరు
నిర్ణయించిన వాయిదాల బాపు యేసాలు పయి
కం ఆసాలున మొక్తడి దాఖలు చెయ్యమంటే అ
క్తడి దాఖలు చేస్తూ వున్నాను. గనుక నాదరఖా
స్తు మంజూరు చెయిన్ని సదరు ప్రకారం నాచే
త ఖదపా దాఖలు చేసుకుని కవులు దయచేయి
చ వలశినదని ప్రార్థిస్తూ వున్నాను. చిత్తగించవ
లెను.... నిశాని పాండి నాయుడు.

౧౮౪౯ సంవ॥ డి. /3 సెప్టంబరు..

మరిన్ని సదరు యేరు వచ్చినప్పుడు సర్కారు తాలూకు నవ్రతల్లు ఉప్పా మొదలయినవి వచ్చినప్పుడు ఆటంకము లేకుండా జరిగిస్తూ వున్నాను యీ సంపయికేం మొం తరపాలోడేరి సర్కారు వారికి దాఖలు తావలశినది గనుక నాదరఖాస్తు ప్రకారం జరిగించ గలందులకు కోరుతున్నాను. చిత్తగించవలెను.

దాఖలు. ది. ౧౪ సెప్టంబరు.

౧౮౪౯ సం॥. పాపినాయుడు నిశాని.

No. 72.

మహారాజశ్రీ దబ్లియు వల్లియం
సు యిస్టెలియరు కృష్ణా డిస్ట్రిక్టు
హెడ్డశిష్టాంటు కలెక్టరు దొరవారి
సముఖానకు.

గన్నవరం తాలూకా తహశీల్దారు తిమ్మ రాజు వెంకటాచలం వ్రాసుకొన్న అర్జీ విన్నపం..

తాలూకే మజుకూరు యిలాకా గ్రామాడు లలో కవింతులు వర్తకులు. ముఖ్యాంసాందార్లు-అగ్రహారీకులు మొదలయిన విశేషం ఆదాయం అనగా సాలు ౧కి రూ॥ ౧౦౦౦ పయిని నఫాకల్గిన వారికి రూ॥ ౧౦౦కి ౧ రూపాల చొప్పున యిన్కం టాక్సు పన్ను కట్టవలశి వున్నదనిన్ని అందుకు తాలూకా కరణాములను రప్పించి ఆసామీ వారీగాంగానా తఖ్ఖీ పంపించవలశినదని. యీనెల ౧౦కేది. ౧౦౬ నెంబరున తమరు దయచేయించిన హుకుం అందినది..

హుకుం ప్రకారం కరణాములవల్ల తఖ్ఖీలు తయారు చేయించి షెడ్యూలు అనే అచ్చుఫారములలో ఆయా కవింతులకు వుండే ఆదాయంకు తఖ్ఖీ దాఖలు చేసుకొని వున్నాను.

వాటిని మొత్తం అభి స్త్రాక్టు నేను తయారు చేయించి నంతలో తాలూకా మొత్తం రూ॥ ౩౦౦౦. మూడువేల రూపాయీలు. అయినది

గనుక ఆసామీ వారి తెఖ్షీలు పెహరిస్తు స హితంగా తమ హుజూరుకు పంపించి వున్నా ను. ఆవి చిత్తగించి యిందుల పయికం వసూ లు చేయుటకు హుకుం దయచేయించవలెనని తమ యొక్క ఘునాన్ని మిక్కిలి ప్రార్థిస్తున్నాను.

దివ్యచిత్తానకు తేవలెను.

౧౮ జూన్ ౧౮౬౧ సంయి

తిమ్మరాజు వెంకటాచలం...

No. 78.

మహారాజ రాజశ్రీ మెయిఫుల్ తేసర్

యిస్క్వయరు కలెక్టరు జిల్లా బళ్లారి

గారి సముఖానకు.

మజుకూరులో చేరిన కూడ్లిగి తాపరస్తు డయిన బసలింగయ్య వ్రాసుకున్న అర్జీ డేమంటే.

మా తండ్రి జంగమయ్యకు గడెకల్లు అనే గ్రామం లో కొంతభూమిన్ని చోలరాశిలో కొంతభూ

ఇచ్చి వుండినది. 12-58 ఫసలీలలో ఆ భూము
లను నా పేరట చేయించినారు. అయితే రెండ్లు
సంవత్సరముల క్రిందట మా దాయాది అయిన
పేరప్ప అనే అతను నేను పసివాణ్ణి అయి వు
న్నందున జోరావరిగా ఆ భూములు నా స్వా
ధీనము తప్పించి తానే అనుభవిస్తూ వున్నాడు.
నా భూములు నాకు యిప్పించమని అడిగితే
నన్ను సకల తంటాలు పెడుతున్నాడు మరిన్ని నా
యిల్లు వగయిరా నా తండ్రి ఆగ్రామ కలాపా
లలో సంపాదించిన సొత్తున్ను తన వశ పరచు
కొన్నాడు. నేను అడిగినప్పుడల్లా సరి అయిన వు
త్తర్వు చెప్పడము లేదు. మీరు తప్ప వేరే ఎవరు
నాకు ప్రాపకము లేనందున నేను మనవి చేసుకు
నేది ఏమంటే. తాము నాయందు దయ చేసి
ఆ జిల్లా శిరస్తా పేరట వుత్తరవు దయచే
యించి సదరహీ పేరప్ప నా జోలికి రాకుం
డా నున్ను నా స్వాధీనములోనుంచి అతను

దురాంత్యతముగా తీసుకున్న భూవములను నాకు తిరుగా యిప్పించి నన్ను కాపాడేలాగున సునూ్ను చెయ్యవలెనని తమరును మిక్కిలి ప్రార్థిస్తూవున్నాను..

బసలింగయ్య చేవ్రాలు.

౧౮౬౧ సం॥ మార్చి తా-౨-.

No. 74.

మహారాజశ్రీ బళ్లారిజిల్లా
ఆక్టింగు కలెక్టరు గారయిన హారిస్ను
దొరగారు.

గుత్తి తాలూకా తహశీలుదారు వెంకట్రావుకు వ్రాయించిన వుత్తరువు యేమంటే..

౧౮౫౫ సంవత్సరముకు మాంతాలూకా మీద రూపాయలు ౭౫-౦-౦ బాకీ నిలువున్నది తరువాత ౧౮౫౭ సం॥కు రూపాయలు ౬౧బకాయి పడివున్నది అనగా రూపాయలు ౪౨-౦-౦ ధాన్యపన్ను నిమిత్తమున్ను తతివర్హా రెమ్మిపన్ను ని

మిత్తమున్ను - యిప్పుడు ౧౮౫౮ సంవత్సరము
ఆఖరు కావచ్చు నప్పటికిన్ని అంతబాకీ ని.
లుప్పకొని వుండడముకు కారణంమేమి బా
జారు అమను ధాన్యపు ధర దొలుకు రెండు
మూడు రూపాయలు తగ్గి పోయినా నేవు అ
ది బాయిజారుకు వ్రాశి తెలియచేశి తరద్దూరడు.
వల్ల మొబల్లగు పయికము ధాన్యము ఖర్చుచే
సి వసూలు చెయ్య వలశి వుండెను. నేవు సంబ
ళము మాత్రము తింటూ సర్కారు రూకలు
యిట్లా బాకీ పడేటట్టుగా చేశి వాటిని వ
సూలు చెయ్యకుండానున్నా యికసాలు చె
య్యకుండానున్ను వున్నావు మరిన్ని బాజా
రినుంచి మాస మాసం వచ్చే పాయికములు-
యందు యేమిన్ని జ్ఞాపకం వుంచనట్టు తెలి
య వస్తున్నది. యిదినేవల్ల కానియెడల బా
జారికి వ్రాశి తెలియ చేస్తే ఆరూకలు వ
సూలు చెయ్యడముకు నేబదులుగా మతివకరిని

పంపించబడవచ్చును. యిది చక్కగా తెలుసుకొని సదరు వ్రాశిన ప్రకారం రూకలు జాజాంగా వసూలుచేసి ధాన్యము యిదివరకు ఖర్చు అయినది యెంత అన్ని యెంత బాకీ వుండే దిన్ని ఆ వివరం పట్టీవ్రాశి వయిజూరితి పం పించ వలశినది. ధాన్యము యేయావత్తు ఖర్చు చేశి బాకీ యేయావత్తు ధాన్యంగా రావలశి వున్నాది రొక్కముగా రావలశివున్నాది పంపించవ లశినది. తెలిసేది..

యెరుఫ్- డబ్లియు- వర్సల్-

౧౮౩౮ సం॥ నవంబరు. ౧౦ తేది..

No. 75.

మహారాజశ్రీ- మేస్టర్- జార్జ

నిసబట్- కలెక్టరు జిల్లా చెంగల్పు

ట్టుగారి సముఖానకు-

ఫిదవి వెంకటరావు పంతులు మజుందారు

తాలూకే తిరుపోరూరు వ్రాసుకొన్న అర్జీ తాత్-మంతే...

తాలూకు మజుకూరులో చేరిన మవుజే పత్రుపట్ నాలుగోపాలవాడు రామస్వామి నాయుడు అనేవాడు సాల్గు జస్తానుంచి ఫ్రాళ్లో హాజరుతేడు. మరిన్ని నఫరు మజుకూరు జమీన్దారు వద్ద పుంజనేల ౧౨ తారీండ్లకు రూపాయలు ౩౧–౮–౦ నిష్కర్ష చేసుకొని వున్నాడనిన్ని స్న ౧౨౩౦ ఫసలీలో మవుజే మజుకూరు జమీన్దారి యిలాకా విడిచి అమానీలో దాఖలు అయినందువల్ల జమీన్దారుడు నడిపించినట్టు పట్టా కాయం చేసి- సర్కారులో స్న ౧౨౩౦ ఫసలీలగాయతు స్న. ౧౨౩౨ ఫసలీవరకు. సర్కారుకు రూకలు చెల్లించి వున్నాడు. ప్రస్తుతం నఫరు మజుకూరు చెన్నపట్నములో వున్నందున నున్ను సదరు నఫరు మీద సాల్గుజస్తాబాకీ రూపాయలు.

౩౧-౮-౧ రావలశి వున్నందుననున్ను, మరిన్ని హా
లు సాలులో మవుజే మజుకూరులో తమపైలం
సాగుబడి దిట్టం చేసే నిమిత్తమున్ను, బాకీ యివ్వ
పోవడమునకు సమాధానము చెప్పడమునున్ను, జిల్లా
దారుడు పిల్వనంపించినందుకు యిదివరకు హాజరు
కాకుండానున్ను, రూకలున్ను చెల్లించక పిక్కిలి
పోలం సాగుబడి లుకుసాను చేసివున్నాడు. యీ
జాబులో సాల్లుజస్తా బాకీ నిమిత్తం సదరుపై
లం విక్రయించి బాకీరూకలకు జమవజా చేసి
యివ్వతమునకయినా సరే యితర విధముగా నడు
చుకోవడానకయినా సరే యేలాగు వాయికం
దయచేస్తున్నారో ఆలాగే నడుచుకొంటున్నా
ను - జిత్తానకు విశదం కావలెను.

౧౮౫౭ సం॥ } సిద్దవెంకట్రావు పంతులు
యేప్రలు తేది } మజుందారు తాలూకు
మజుకూరు.

No. 76.

మహారాజశ్రీ యఫ్-హెల్ప్రి-త్రీజ
యరు యిస్క్వైయరు విజయనగరం
జమీందారీ స్పెశియాల్ యేజం
టు దొరవారి సముఖానకు.

విజయనగరం తాలూకా యిలాకా మన్యగ్రా ష్ఠాం కాంపఠస్థుడైన కంతిపాంటి పేరయ వ్రాయించి దాఖలుచేసిన అర్జీ విన్నపములు:

నేను -౨౨- సంవత్సరములకింతట మజుకూరులో త్రయానకు గొనుక్కొన్న పిళ్ళారిచేను. అనే మాన్యం భూమిలో కొంత మెట్టభూమిన్ని బీటిభూమిన్నికొంతానున్ను మజుకూరు నాయడయిన తాళ్ళప్రాడి బన్నాయి సదరు భూమిలో పండిన ౧౬ రూప్యాల. కిమ్మతుగల జొన్న వినుప ఫలంతోటి సాలుగు జన్నలో ఆక్రమించుకొన్నాడు. యిందుకు -౪-౫- నెలల కిందట పక అర్జీ తమ హుజూరున దాఖలుచేసుకొని వున్నానుగాని

తారీఖు యీందులేదు. దాన్ని యిదివరకు తాము దరియాప్తులోకి తెచ్చినారుకారు. యిప్పుడు నేను ప్రార్థించేది యేమంటే సదరు భూమి విషయమయిన దస్తావేజులు. చెకుబందీ పట్టాల వల్లనున్ను యీ దిగువనేను వ్రాసుకున్న సాక్షులవల్లనున్ను తమహాయిజూరున రుజువు పూరాగా విత్తగించి సదరు బిన్నాయుడు ఆక్రమించుకొన్న నామాన్యంలో మెట్టభూమిన్ని సదరు భూమిలో పండిన జొన్న మినుప మాసూలు వగయిరాలు గసాను. రూ|| - ౧౬ రున్ను బిన్నాయుడు వల్ల నాకు యిప్పించవలెనని ప్రార్థిస్తాను విత్తగించవలెను.

సాక్షులు. తంతిపాటి వీరయ్య

తోలేటి అప్పయ్య

వగయిరాలు.

౧౮౫౮ సంయుజూలై౧౫ది.

No. 77.

మహారాజ రాజశ్రీ ఘనతవ
హించిన రివిన్యూ బోర్డు మెంబర్ల
వారి సన్నిధికి..

నెల్లూరు జిల్లాలో చేరిన ములుమూడి గ్రామ పరస్థులయ్యిన ములుమూడి శీతారామయ్య - కాంతంటూరి లక్ష్మి నరసయ్య వ్రాసుకొన్న మనవిజేశేదేమంటే..

మన్రుజే మజుకూరులో మా పట్టా భూములలోని మెట్టులో గ్రంంకూర్బా- అప్పుతీసి ఖర్చు చేసి వకభావి తొవ్వించి ౧౨౬౨ ఫసలీ వరకు ఆ భూమిలో ములకు పంట చేసుకుంటూ భుక్త పరచుకుంటూ వచ్చినాము. ఆయితే ఆగ్రామ కరణం ౧౨౬౨ ఫసలీలో మేము కొమర పూంటి చెరువు నీళ్లు మా భూములకు పారించుకొన్నామని రు-౧౧-౭-౦ యింజాంఫా పన్ను కట్టి జమాబంది కాగానే వక తెల్సి తయారు చేసి వసుఖూలికి

పంపినాడు. మేము యిది వినగానే తహశీలుదారు వారికి అర్జీ యిచ్చుకున్నందుకు వారు యీ సంగతి విచారణచేయుటకయి రివిన్యూ యిన్స్పెక్టరును పంపించినాడుగాని మేము కైమరపూరి చెరువునీళ్లు మాభూములకు తెచ్చుకోలేదని ఆ విచారణవల్ల తెలిసినందున అందుల రిమాండర్ సహితము తహశీలుదారు వారికి వశ రిపోర్టు వ్రాసి పంపించినంతలో వారు ఆలోచించి ఆ భూమికి యీజాఫా పన్ను కట్టవలసినదని అక్కరలేదని కలెక్టరువారికి తెలియచేసినారు. అందుమీద ఆ సంగతి పునర్ విమర్శచేసి అందుల వాస్తవము తెలియచేయుమని అప్పుడ్లో తహశీలు పనిచూస్తూ కృష్ణ సుబ్బయ్యగారు ఉత్తరువు అయినందున అదే ప్రకారం తిరుగా ఆ భూములను తనఖీ చేయవలసినదని ఆ యిన్స్పెక్టరుకు ఆజ్ఞ అయినది తరువాత సదరహి తహశీలుదారుడున్ను ఖుద్దున ఆ భూములను.

తనకే చేసి ఆ తీరువ తోశివేలరు వలశనదని బందూ
ను చేసుకున్నా కలెక్టరుగారు ఆ విషయములో.
సమాధానములేక సదరహి శాస్త్రి పన్ను తోలయక
ముందేదని చలపక్షి వున్నాడు కాబట్టి యీ సంగతి
బోర్డువారికి తెలియచేతామని అందునగురించి కలె
క్టరు తీర్పుకు నకలు యిప్పించవలెనని మేము యెంత
అడిగినా ప్రయోజనము లేనందున బోర్డువారి
కి శ్రేత పరుచుకొంటిమి వారు మా అర్జీ కలెక్ట
రు వద్దికి పంపించినందుకు వారు సదరు రిపోర్టున్ను
కరారము యిచ్చిన కయిఫియ్యతున్ను చూడకుండా
మేము శాస్త్రి పన్ను కట్టవలసినదే అని అందుమీద
యిండార్సు చేసినారు గనుక తహశీలుదారువా
రికి మేము యిచ్చుకున్న రెండు అర్జీలున్ను యిన్
స్పెక్టరు చేసిన రిపోర్టు-౧- గ్రామస్తులు యిచ్చిన క
యిఫియ్యతు-౧- ఈ మలా నాలుగు కాకితములు
యింగ్లీషు తర్జుమా సహితము యిందులో వు
ఉఫ్రాంపు చేసుకొన్నాము...

మరిన్ని వ్రాయిన నెల ౧౮ తేదిన స్టాంపు
లో వ్రాయించిన వాంటి నకళ్లు తెనుగులో బోర్డు
వారికి పంపించుకున్నాము గనుక బోర్డువారు మా
సంగతి చిత్తగించి కలెక్టరు చేసిన అన్యాయపు తీర్పు
ను రద్దు చేయ వలసినదే కాకుండా మావద్ద అక్ర
మముగా పుచ్చుకొన్న రు ౧౧-౭-౦ మాకు తిరి
గా యిప్పించ వలెనని తమ ఘనాన్నిగూర్చి మి
త్రి వేడుకొంటున్నాము..

ఫిబ్రవరి ౧౪ తేది-
౧౮౬౭ సం॥

ములమూడి శీతారామయ్య చేవ్రాలు
తాకంటూరి లక్ష్మీనరసయ్య చేవ్రాలు.

No. 78.

మహారాజశ్రీ థామస్ అల
గ్జాండరు యిస్టేయరు కలెక్టరు
జిల్లా రాజమహేంద్రిగారికి.

కరప సంమ్మరు దారోగా అనంతరయ్య వ్రాసు

కొన్న అర్జీ విన్నపములు..

పోలు సాలున స్వ. ౧౨౬౦ పసలితి మజుకూ
రు కాపరస్థులైన గ్రంధి నారప్ప యీండవిజార తా
లూకు నిల్వ వున్న వుప్పు కొఠాలున్నగోరా ౩౯౧-క
లకత్తా గరిశెలు జట్టితి పుచ్చుకొని గలందులకు కొ
రి సర్కారుకు రూపాయిలు పదివేలు దాఖలు
చేస్తున్నానన్ని అవి కొలపించుకొనేపదములారి
సంభవించే హెచ్చు తగ్గులు సర్కారుకు నిమిత్తము.
లేదనిన్ని వాండలమీద యెగుమతి చేసే యెడ
ల పట్టే ఖర్చంటియ్యారు ఖర్చు తానే పెట్టుకుం
టా ననిన్ని వారలయొక్క బిల్లాపు తేదింగుత
న యేజంటు పేర దయచేయించ వలసినదనిన్ని
యిందున గురించి స. కష్టము ఆపీసులోవుం
డే రేవు తీరవ తనకు తగలకుండా మామూలు.
ప్రకారము జరిగేలాగున సెలవు యిప్పించ వల
సినదనిన్ని కోరి యేలనవారిపేర దరఖాస్తువ్రాశి

దాఖలు చేశినాడు యీ బాంబతులలో నా
అభిప్రాయమును విశిద పరుస్తూ వున్నాను- గను
క క్షమించి కోరుతాను యేమంటే- సాలుగు జ
ప్తులో లంబాడి తండానమ్మకు ఖరీదు చేసి-
యెగుమతి చేయించ్చుకొ వచ్చిన యడల యీ
కొఠారంలో వుంతే సంమ్మకు రాసులు రమా
రమి- ౧౩౦౦౦లు కలకత్తా గరిశెలు. వుంటున్నవి
గనుక తనకు ౧౪౦౦౦కు యిప్పించమని యీ
గ్రామ కాపురస్తుడయిన సామినేని రాజన్న ద
రఖాస్తు చేస్తే అందున గురించి నాకు సమాధా
నము లేక మామూలు ఖరీదుకు లంబాడీలను రా
జీ పరచి నేను వద్ద వుండి కొఠారులో వుండేరా
సులు కొలపించి అంమ్మకము చేయిస్తే ముప్పైవేల
బల్లర బంగాళా గరిశెలు కొలతువచ్చి లభ్యాతో
బైయారు వేల రూపాయీలు జమకు వచ్చిన
దనిన్ని అందున గురించి తపిశీలు యావత్తున్నా
స్థ- ౨౨౫౯ ఫసలీ ౧౮౪౯ సంవత్సరం నవంబ

నెల. వి. 15 రిపోర్టుగా చేసుకుని వున్నాను..

౧౮౫౦ సం॥ దివ్యచిత్తానకు తేవతెమా.

జూలయి నెల. ౧౫ తేది. అనంతయ్య...

No. 79.

మహారాజశ్రీ వుల్లింయం నాంకిన్స్
యిస్కైయరు కలెక్టరు జిల్లా మచిలీ
పట్ణం వగయిరా దొరవారి సము
ఖానకు..

తిరు వూరు తాలూకా తహశ్శిలుదారు శ్రీరాం రాజు నరసింగరాజు పంతులు వ్రాసుకున్న అర్జీ విన్నపం...

తాలూకే మజుకూరు యిలాకా సర్కారు అమాని గ్రామము మయిన చనుబండ గ్రామంకు చేష్ట కరణమయిన పానుగంటి కృష్ణయ్యాపెద్దవాడు అప్పుడుబాత అతని మేనల్లుడు రామయ్యను కరణీకం గుమాస్తాగా వుంచి గ్రామమె

ఖిలు వ్రాయుస్తూ వుణ్ణాందునమున్ను అగ్రా
మం తాలూకు తివిమ్మార్గ్ వగయిరాలు శిస్తు
రూపాయిలు సదరహి గుమాస్తా వసూ
లు చేసి తాలూకా కచ్చేరికి యిర్సాలు చేస్తూ
వుణ్ణాందునమున్ను సదరహి గుమాస్తా సర్కారు
వని పట్టికు తెఖ్ఖులు మీద వ్రాళ్లు చేస్తూ వున్నా
డుగాని అసలు కరణం కృష్ణయ్య కలక్టరు గారికి
గుమాస్తాను వుంచుతానని వశదపరచ వారి వు
త్తరువు మీద వుంచలేదు అయితే పసిలుసాలు
న అక్టోబరు నెల కిస్తీ వయికం వసూలు చేసేయ
కల నిల్వ దస్తులో - రు - ౨౫ సదరహి గుమా
స్తా రామయ్య అగ్రామ సరాబును అడిగి
పుచ్చుకొని యీ వయికం సర్కారు ఖతాలో
సదరహి గుమాస్తాన్ను - సరాబున్ను జమక
ట్టకుండా తతిమ్మా దస్తు వయికం జమకట్టి అ
ది తాలూకా కచ్చేహారికి యిర్సాలు చేసినా
డు తరువాత సదరహి - రు - ౨౫ - లు దస్తు గుమా

స్తా రామయ్య స్వంత వ్రయం చేసుకొని వు
న్నాడు. యీ సంగతి చెతుబంద గ్రామ కాప
రస్థుడయినటువంటిన్ని శేరి వ్యవసాయం దారు.
అయినటువంటిన్ని చంద్రయ్య అనే బ్రాహ్మ
డు తాలూకా కచ్చేరికి యీ నెల ౧౬ దినవా
జరయి నాతో తెలియ చేసుకున్నందున తక్షణాంచ
దరవా గుమాస్తానున్ను ఆ గ్రామ మునసపు పెత్త
నదారులున్ను నా తాలూకా కచ్చేరికి రప్పిం
చి వాంగ్మూలం పుచ్చుకొన్నంతలో సదరవా.
రు. ఉక్తలు గుమాస్తా రామయ్య స్వంత వ్ర
యం చేసుకొన్న సంగతి వాస్తవమయినట్టుయ
కరారు అయినది అందుమీద అక్టోబరు నెల
కిస్తి ఆగ్రామంలో యున్న రూపాయలు. యే.
యే ఆసాముల వల్ల వసూలు చేసినదిన్ని యే
యే ఆసామికి రశీదు యిచ్చినదిన్ని తేనదిన్ని ద
రియాప్తు చేయుటకయి చనుబంద గ్రామంలో
కి నేను వెళ్లి విచారించినంతలో కొందరు ఆసా

మీరలకు బొత్తుగా రశీదులు యివ్వక వుండు
యున్నారని రయితులకు భ్రమ పెట్టి- ఉ॥ రూ॥-
రామయ్య వాదించినట్లు స్పష్టంగా రుజువు అ
యినది. కాబట్టి మనవి వ్రాసుకునేది యేమంటే.
సదరహీ.రూ॥- ఉ॥ల్లు దస్తు గుమాస్తా రా
మయ్య యిచ్చిన వాఙ్మూలం.౧-వనుబంధగ్రా
మమునసబు పెత్తనదారులున్ గ్రామ సరాబు యి
చ్చిన వాఙ్మూలములు-౪-వెరశి.౬ వాఙ్మూల.
ములు యిందుతో పంపించుకొని సదరహీరా
మయ్యను కొండా తాలూకా జవాన్ క్రిష్ణ
శింగు గుజావతు పంపించినాను. రకాదుర్ బత్త
గించి గుమాస్తా రామయ్యకు శిక్ష యిప్పించ
వలె ననిన్ని- అసలు కరణాము నను బరతరఫు చే
సి సర్కారు తరుఫు గుమాస్తాగా వేరే వకరిని
నిర్ణయించ వలెనన్ని సదరహీ ఉ॥ రూ॥ ల్లు రె
ట్టింపు ౧౫౦ రూపాయలు గుమాస్తా రా
మయ్య వల్ల వసూలు చేయించ గలందులకు

ః సుఖం కావలెనని తమ యొక్క షునాన్ని పిక్షీలు ప్రార్థిస్తాను- దివ్యచిత్తానకు తేవలెను.

౧౮౬౦ సం॥ దిరి జనవరి..

ద్రోణంరాజు నరశింగరావు

No. 80.

మహారాజశ్రీ బళ్లారి జిల్లా

కలెక్టరుగారయిన - ఏ. ఎ. భేజు

దొరగారి సముఖానకు.

బళ్లారి జిల్లా కసుబా బళ్లారి తాలూకా తహశీలుదారు అయిన భీమరావు వ్రాసుకొన్న అర్జీ...

యీ తాలూకాలో ౧౨ మందిరయితులు రూ॥ ౧౦౨.౪.౩. వరకు బకాయి పడివుండేటందున అందు నిమిత్తం అమ్మవలశి వుండేవారి భూములకు వక పట్టి యిందులో ఝు ప్రాంప్తు చేసుకొన్నాను- వీరిలో ముగ్గురు వక

ఆకారం అయినా చెల్లించలేదు - అయితే గురువా
త్రం ఆరవాళ్లు చెల్లించుచున్నారు గనుక యింక
తులున్ను యీ ప్రకారం చేయకుండా వుం
డే నిమిత్తము వారి భూములు అమ్మితేమం
చిదని నాకు తోస్తున్నది. యెందుకు బాకీచె
ల్లించలేదని అడిగితే రెండు సంవత్సరములుగా
పయిర్లు బాగా ఫలించనందునను తమప
శువులు నష్టమయి పోయినందుననున్ను యీ
రెండు కారణముల వల్ల తాము బాలా క
ష్ట పడుతున్నామనిన్ని చెప్పుతున్నారు యీ
రెండు సంవత్సరములుగా వర్షములు తక్కువ.
అయిన వనిన్ని అందువల్ల పంటలు తప్పి అయి
న వనిన్ని చెప్పడం నిజమేగాని అప్పుడంతా ధా
న్యము ధరలు నిండా హెచ్చినందున పంటన
ష్టమును యెత్తి వేస్తున్నది గనుక యీ విషయ
ములో యెట్లా నడవ గలందులకున్ను హు
కుం దయ చేయించవలెనని మిస్తరు థ్రాకీగ

స్తనాన్నను- బత్తగింపవలెను.

౧౮౬౦ సం॥ భీమరావు.

ఫిబ్రవరి ౨౦ తేది. తహశీలుదారు.

No. 81.

కడప జిల్లాలో చేరిన మదనపల్లె
డిస్ట్రిక్టు మునసబు కోరటు వారి
సముఖానకు...

మదనపల్లె తాలూకాలో చేర్చి పెరమనూరులో వుండే సుబ్బిగాడి మీద సదరహి మదనపల్లెలో వుండే కోమటి నారాయణసామిశెట్టి వ్రాయించి దాఖలు చేసిన ఫిర్యాదు.

౧౮౬౫ సంవత్సరం యేప్రిలు నెల ౧౫ తేదిన యీ ప్రతివాది నావద్ద ౨౦ రూపాయలు అప్పు పుచ్చుకొని- అందుకు గాను ౨ పుట్లరాగులు తొందరగానే పంపించేటట్టు వొ

ప్పుడాని నాకు వక తఖ్ఖి వ్రాయించి యిచ్చినా
డు అయితే ప్రతివాది షరతు ప్రకారం ఆధా
న్యమును పంపించకుండా కాలహరణము చే
స్తూ వున్నాడు కాబట్టి తాము సదరహీ ప్రతి
వాది వల్ల పుట్టిగతి క్రయం రూ- ౧౨-౮-౦ వం
తున యిప్పటి ధర ప్రకారం అయిన రూ- ౨౪
న్ను నాకు ప్రతివాది వల్ల తీసి యిప్పి వలెనని కో
రుతున్నాను. ఆతను నావద్ద యీ ఖరారు చే
సినప్పుడు సాక్షులు వుండి వున్నారు.

వుత్తరువ్ అయిన యడల వారివల్ల యీ
సంగతి రుజువు పరుస్తున్నాను.

౧౮౬౫ సం॥రం ౧౬ ది జూలై

నారాయణస్వామి శెట్టి చేవ్రాలు.

No. 82.

కడప జిల్లాలో చేరిన తాడిపత్రిడి
శ్రేష్ఠ మునసబు కోరటు వారి సముఖానకు

కడప జిల్లాలో చేరిన పత్తిపాటి కాపురస్తుడయిన సుబ్బరామయ్య. సఖ్యవ్రాంకులలో వుండే కుప్పుసామయ్య మీద దాఖలు చేసిన కంప్లయింటు—

౧౮౯౪ సంబ్బు జూలయి నెల ౩౦ తారీఖున యీ ప్రతివాది నావద్ద ౨౮ రూపాయిలు అప్పు పుచ్చుకొని ఆ పయికమును నూటికి ౧ వంతున వడ్డితో మరుసటి నెలలో యిచ్చేటట్లు సదరు తారీఖుననే స్టాంపుమీద పత్రము వ్రాశి యిచ్చినాడు గాని- వాయిదా పోయి రెండు నెలలు అయినప్పటికి పయికమును చెల్లించకుండా కాల హరణము చేస్తున్నాడు- కాబట్టి సదరు ౨౮ రూపా అందుకు అయిన వడ్డి రూపాన్ను సదరు ప్రతివాది వల్ల తీశి యిప్పించవలెనని ప్రార్థిస్తున్నాను..

౧౮౯౪ సంవత్సరం నవంబరు ౧౦ తేది..

సుబ్బరామయ్య చేవ్రాలు

No. 83.

బెజవాడ తాలూకా డిస్ట్రిక్టు మున
మునసబు కోర్టువారి సముఖానకు.

వాది.	ప్రతివాదులు.
కుజినిమెట్టు వెంకటరావు సాకిన్ అడివి నక్కలు. పరగణా రెసుంబ్రస్తయి.	ప్రతివాది గోగులమూడి రామిరెడ్డి సాకిన్ అడివి నక్కలు మీద దాఖలు చేసిన ఫిర్యాదు.

సదరహి ప్రతివాది మీద నావల్ల తేబడ్డ ఫిర్యాదు యేమన్నను. నాకున్ను ప్రతి వాదికిన్ని ౨ సంవత్సరములుగాం రూకల లావాదేవీకద్దు.. ౧౮౬౦ సంవత్సరం. మార్చి నెలలో సదరు ప్రతి వాదిన్ని అతని సహోదరుడున్ను మాయింటికి వచ్చి యిప్పటి బాజారు ధరవాడికి నాలుగు పుట్ల ఆముదాలున్ను పదిపుట్ల జొన్నలున్ను యివ్వవలశిన దనిన్ని యిందుకు వడ్డి సుమారు వశ పత్రము వ్రాశి యిస్తామనిన్ని చెప్పి అసలు,

న్యూస్ పత్రిక్స్ యిది మొదలుకుని నాలుగు నెల
లలో యిచ్చే పత్రం వ్రాసను తీసుకో గలవా
రమనిన్ని చెప్పి సదరహి ప్రతివాది నూంటికి వ
కటి కాలు రూపాయి వడ్డి చొప్పున. ౬౪౦ హా
యలకు ౧౮౬౦ సంవత్సరం మార్చి నెల తేది ౨౦ తారీ
ఖున పత్రం వ్రాశి యిచ్చి నందున అడివి నక్కల
లోగా వుండే వక కోమటి వల్ల ధాన్యం కొంట
పించి ౧౦ పుట్ల జొన్నలున్ను పుట్టి ౧కి ౪౦ హా
యలు చొప్పున నున్ను ౪ పుట్ల ఆముదా
లు పుట్టి ౧కి ౬౦ హాయలు చొప్పున నున్ను
కొలిపించి జమలోకి ౬౪౦ హాయలు ప్రతివా
దికి ఇచ్చినాను. పత్రం షరతులు ప్రకారం మొ
దటి వాయిదాకు సదరహి ప్రతివాది ౧౬౦
హాయలు చెల్లించినాడు. గాని రెండు మూడువా
యిదాలలో యేమిన్ని చెల్లించలేదు వయిదము
ను గురించి అడిగినంతలో రూకలు తాను-న్యూ
వడ్డితో కుంకాపకపోరే చెల్లిస్తానని పత్రం వాయి

దా కాలం వెళ్లిపోయి మూండు నెలలు అయి నప్పటికిన్ని వడ్డిగాని అసలుగాని యిదివరకు చెల్లించలేదు రూకలు గురించి నేను అడిగినప్పుడల్లా నాకు క్రమముయిన జవాబు చెప్పడముతేదు గనుక యీ సంగతి పూరాగా విమర్శించి వడ్డిన్ని అసలున్ను నాకు తీశి యిప్పించే న్యాయం చెయించవలెనని మిక్కిలి ప్రార్థిస్తూ వున్నాను.

౧౮౬౦ సంవత్సరం ది ౨౦ శెప్టెంబరు.

కంభం మెట్టు వెంకట్రావు చేవ్రాలు.

No. 84.

మహారాజశ్రీ విశాఖపట్నం
ప్రింసిపాల్ సదరమీన్ కోర్టు
వారి సముఖానకు.

సీతానగరం ఆక్టింగు డిస్ట్రిక్టు మునసబు బలిజపల్లి పార్వతీశ్వర శాస్త్రివారు వ్రాసుకున్న అర్జీ విన్నపం...

యీ డిస్ట్రిక్టు మునసపు కోర్టు ఫయిలు.

౧౮౪౧ సంవత్సరం- నెం- ౩౧౫

వాది గ్రంధి వీరయ్య   ప్రతివాది వంతాంచు
ల వెంకటక్రిష్ణమ్మ---

యీ నంబరులో ప్రతివాది తాలూకు సొత్తులు ఆస్తి జప్తి చేయించినప్పటికి హాజరు కాలే దనిన్ని బిత్తాను సారం బాంప్తునహుకుం దయిచు చేయించ వలెననిన్ని తమ కోర్టువారి పేర యీనెల ౧౮ తారీఖున ౭౯ నెంబరు విజ్ఞాపన ప్రాసుకుని వున్నాను.

సదరు యిద్దరు సొత్తులు యీనెల ౧౯ తారీఖున నా యెదటికి హాజరయి సొత్తుం తెలియు చేశినారు గనుక వాండ్లు నా యెదటికి హాజరు కావలశినది లేని సంగతి ఘనమయిన తమ కోర్టువారి బిత్తానకు విశదం నిమిత్తం యీ విజ్ఞాపన ప్రాసుకున్నాను బత్తగించ వలెను..

సీతానగరం డిస్ట్రిక్టు
మునసబు కోర్టు-
ది ౨౪ జూన్ ౧౮౭౪ సం॥ } బ-పార్వతీశ్వర శాస్త్రి

No. 85.

బెజవాడ తాలూకా డిస్ట్రిక్టు
మునసబు కోర్టువారి సముఖానకు..

ప్రతివాది. వాది.

గాజుల మూంది రామిరెడ్డి కంభం మెట్ల వెంకట్రావు
సాకిన్-౹ మున్నస్థలం పరగణా ఖ్వ-సాకిన్- డిటో
లో చేరిన అడివినక్కలు..

౧౮౭౦ సంవత్సరం. నెం ౧౦౭ రున వాదినా మీంద దాఖలు చేసిన కంప్లయింటుకు నేను దాఖలు చేసిన ఆన్సరు ఏమంటే ౧౮౭౦ సం॥ మార్చి ౨౪ తారీఖున నేను వాది వద్ద ధాన్యమును పుచ్చుకొని రు- ౭౪౦ లకు పత్రము వ్రాశి యిచ్చినది నిజమే- నేను ప్రతి వాదికి పయికము

ను బాకీ లేకుండా చెల్లించి అతని వద్ద పుచ్చుకు
న్న రశీదులు మూడున్ను యిందుతో దాఖలు
చేసుకున్నాను వాడికి నేను వ్రాశి యిచ్చినపత్ర
ములో పత్రం మీద చెల్లు వ్రాయించేటట్లు
షరతు వ్రాశి వుండలేదు వాడి నేను అప్పుడ
ప్పుడు మామూలు ప్రకారం అతని తాలూ
కు మనుష్యులచేత చెల్లించిన పయికము రశీదు
లు యిచ్చిన్ని తనకు పయికము ముట్టలేదని చెప్పు
తున్నాడు కాబట్టి రశీదుల మీద వాడి చే
వ్రాలనున్ను పయికమును పట్టుకపోయిన అత
ని తాలూకు మనుష్యులను విమర్శించి ఫిర్యా
దును రద్దు పరచి న్యాయం చేయించి నాకుత
గులబడి అయిన కోరటు ఖర్చులను వాడి అచ్చు
కునేలాగున తీర్పు చేయువలె నని ప్రార్థిస్తున్నాను

౧౮౬౦ సం॥ సం॥ ది ౧౯ అక్టోబరు.

గాంగులమూర్తి రామిరెడ్డి వ్రాలు

No. 86.

నెల్లూరు జిల్లాలో చేరిన గూడూ
రు తాలూకా మునసబు కోర్టు
వారి సముఖానకు..

నెల్లూరు జిల్లాలో చేరిన పిడూరి కాప రస్తుడయ్యిన పొంరుగంటి రామదాసు ఆవూరిలో వుండే తుంమాంటు సాంబిరెడ్డి మీాద దాఖలు చేసిన ఫిర్యాదు

సదరహీ ప్రతివాది ౧౮౬౫ సం॥ జూన్ నెల తే౧౫ది సదరహీ పిడూరిలో వుండే నా భూముడున్ని సం ౧ కోరు చేల్లిస్తానని నాతో కరారు చేసుకున్నాడు తరువాత కోత కాలమందు నేను ఆతని వద్దికి పోయి పయిర్ల స్తితిన్ని ఆ సంవత్సరం యెంత ధాన్యం పడును అనిన్ని అడిగినంతలో నాకు ఆతను సరి అయ్యిన జవాబు చెప్పకుండా నేను పయిర్లనుగురించి అడగవలశిన నిమిత్తము లేదు నేను యిచ్చే కోరు నేను తీసుకో

వలశనది అని చెప్పినాండు అందుకు అప్పుడుపూం
రితే వుండి కోత కాంగానే నాంకు రాంవలశినవ
ఫుట్లు ధాంన్యము అడిగినాను అంతటు అ
తడు వక పుటి మాంత్రమే యిచ్చినందున ఆసంవ
త్సరంలో తతిమ్మాది యిస్తానని చెప్పినందుకు
నాంకు యీం ధాంన్యం తప్ప వేరే జీవనోపాంయంలే
దు అని నేను యెంత చెప్పినా ఆతను నాంకుయి
వ్వనేలేదు గనుక సదరహిం ప్రతివాందినిన్ని నాంత
రపు సాక్షులనున్ను విచాంరించి ప్రతివాంది వల్ల
నాంకు రాంవలశిన ధాంన్యం యిప్పించ వలెనని కో
రుతున్నాను...

౧౮౬౫ సంవత్సరం డి- ౧౦ నవంబరు-

పెరుంరుగంటి రాంమదాంసు నేవ్రాలు

No. 87.

మహారాంజశ్రీ జెజ వాండతాం

లూంకాం డిస్ట్రిక్టు మునసబు కోర్టు

వారి సముఖానకు-

వాది రేవణారి చర్ల సీతయ్య సాంత్ కొం
డపల్లి ప్రతివాది పుష్పులూరు శరభయ్య సాం
త్ గూండపల్లి పరగణే బెజవాడ మీందబాఖి
లు చేసిన కంప్లయింటు యీ ప్రతివాది. ౧౮౪౯
సం॥ ది ౧౪ మే తారీఖున తన కోమారుడి వి
వాహం చేసుకునే నిమిత్తము రు- ౨౦౦ లు బ
దులు పుచ్చుకొని అందుకు తన తాలూకు-
గూండపల్లి గ్రామంలో వుండివున్న లోగిల
ని తాకట్టు వుంచి ౪ రూపాయలు ఖరీదుగల స్టాం
పు మీద తాకట్టు పత్రము వ్రాశియిచ్చి యీ
రూకలు ఆరు వాయిదాల మీద నాకు
గాని యీ పత్రం నేను ఎవరికి త్రాంసుఫ
రు చేస్తే వారికిగాని చెల్లించు తున్నానని.
యీ పత్రం షరతుల ప్రకారం నడుచుకుంటూ
న్నానని వ్రాసుకొన్నాడుగాని పత్రం షర
తుల ప్రకారం యీ రోజు వరకు వకవాయి

దాం పయికం అయినాం నాంకు యివ్వ లేదు మ
రిన్ని సదరహిం తాంకట్టు ఆస్తినాంకు యెదరిక
లేకుండాం చేశాలు బ్రువర్మాయ్యాకు యీంసం॥
రం దిసంబరు ౨ తేదిన రు౪౩ంలకు విక్రయించే
సినట్టు నాంకు తెలిశినది అందుపయిని నాంపయి
కం నాంకు యిచ్చి పత్రం తీసుకో వలశినదని ప్ర
తివాంది తో నేను చెప్పినంతలో యిప్పట్లో తన
వద్ద సొమ్ము హాజరు లేదనిన్ని ముందు ఆరుమా
సములలోగా సొమ్ము యిచ్చి పత్రంమీంద చె
ల్లు వ్రాశి పుచ్చుకొంటాననిన్ని మధ్యవర్తుల
యెదట ప్రతివాంది నాంతో చెప్పినాండు తాంబ
క్షి ఆ తాంకట్టు పత్రమును యీం కంప్లయింటు
తో దాంఖలు చేసుకున్నాను-

నాంతాంలూంకు సాంక్షి దస్తావేజులు విమ
శగా అయ్యే లోగానే ప్రతివాంది చరస్థిర ఆస్తి
విక్రయించి యితరప్రదేశములకు పరాంరి అయి
పోతాండు గనుక ప్రతివాంది తాంలూంకు యి

ల్లి ఆస్తి జప్తుచేయించి తాకట్టు ఆస్తి యేలం
లో విక్రయించి అసలు ఫాయిదాలున్ను కో
రటు ఖర్చులున్ను నాకు యిప్పించవలెనని కో
రటువారి ఘనాన్ని మిక్కిలి ప్రార్థిస్తున్నాను.

౧౮౫౭ సంవత్సరం	రేవణశివర్ల సీతయ్య
డిశెంబరు ౨౦ తారీఖు.	చేవ్రాలు.

No. 88

విశాఖపట్టం జిల్లాలో చేరిన శీతా
నగరం డిస్ట్రిక్టు మునసఫు కోర్టువారి
సముఖానకు.

వాది.	ప్రతివాది.
కంసాల రామస్వామి. సాకిన్ శీతానగరం.	అద్దెపూరు కాపరస్తుడైన రామయ్య అనేబ్రాహ్మణి మీద వ్రాయించి దాఖలు చేసిన ఫిర్యాదు యేమన్ననూ...

సదరహీం ప్రతివాది నావద్ద వెండి మురుగులు మొదలయిన్ని-నగలున్ను బంగారు తంత్రసరి మొదలయిన్ని నావద్ద చేయించుకుని వాటి కూలి రు-౪౦-పాయలలో ౧౮౬౬ సంవత్సరం-జూన్ నెల తే౧౬తారీఖున అయిదు రూపాయలు చెల్లించి బాకీరూపాయలు ౮ రోజులలో చెల్లిస్తానని చెప్పి నేను యెన్నిమార్లు అడిగినా యిస్తానని చెప్పి యివ్వకుండా తిరాయిస్తున్నాడు కాబట్టి సదరహీం ప్రతివాదికి సమ్మను చేయించి పిలిపించి సదరహీం మొకద్దమా విచారణచేసి తతిమ్మా రు- ౩౫ పాయలున్ను యిప్పించవలెనని ప్రార్థిస్తు వున్నాను.

౧౮౬౬ సంవత్సరం ది౪. ఆగష్టు

రామస్వామి చేవ్రాలు.

No. 89.

మహారాజశ్రీ సదరు కోరటు

జడ్జీలగారి సముఖానకు:-

గుంటూరు జిల్లా కోర్టు ఫయిలు ౧౮౫౪ సంవత్సరం నెం-౭౩౦ లో ప్రతివాది అయిన వాసా రామన్న అనే అప్పిల్లాంటు వ్రాసుకున్న అర్జీ విన్నపము--

మాకు చాలా దూరపు బంధువు అయ్యి వాసా మంగయ్య అనే అతను - మా తాతగారు జమీందారుల కాలమందు సంపాదించిన మాన్యమున్ను దానికి ౫౦ గజాల దూరములోనుండే ౭౦ కొబ్బరి చెట్లున్ను ౧౦౦ అరటి చెట్లున్ను వకనుయ్యి- చిన్నలోగిలి యివి అన్నీ తనవయినట్లున్ను తన అన్నగారు సంపాదించినట్లున్ను అతను చనిపొయ్యే కాలమందు అతనికి సంతతిలేనందున తనకు యిచ్చివేసినట్లున్ను తప్పు పత్రములు పుట్టించి ౫ సంవత్సరాలకు ముందు చనిపోయిన పాండ్రనూరి సూరన్న వగయిరాలు చేసినట్లు సాక్షి వ్రాళ్లు చేసి నేను నిరుడు నాపైలం వ్యవ

సాయం చేసుకునే సమయమందు తనతోకూడా తన పాలెళ్లను పిలుచుకొని వచ్చి అడ్డగించి నామీద జిల్లా కోర్టుకు వారికి అర్జీ యిచ్చినందు వారు ప్రార్ద్యాం జమీందారుగారు నాకు దయచేయించిన పత్రములు చూడకుండా వాది పక్షము తీర్పు చేశినారు.

యిందువల్ల కొబ్బరి మొక్కలు వుండే భూమి మొదలయ్యి ఆస్తి నాస్వాధీనం తప్పిపోవడమే కాకుండా నేను యికముందు జీవనమునకు కూడా ఆధారము లేకుండా కష్టపడవలశి వచ్చినది గనుక సాక్షులు మొదలయ్యి ఆధారములు విచారించి నాఆస్తి నాస్వాధీనము చేయించవలెనని వేడుకుంటున్నాను.

౧౮౫౦ సంవత్సరం
మార్చి ౧౦ తారీఖు.

వాసారామన్న చేవ్రాలు

No. 90.

కడప జిల్లాలో చేరిన మదనపల్లి

డిస్ట్రిక్టు మునసబు కోర్టువారి

సముఖానకు:-

వేముల బుచ్చిరెడ్డి - మదనపల్లి తాలూకా లో చేరిన రామాపురం కాపురస్తుడయ్యిన తిమ్మయ్య మీరాద దాఖలు వేసిన కంప్లయింటు.

సదరు తిమ్మయ్య నాలుగు నెలల క్రిందట. నా యింటిని నెలకు ౪ రూపాయల వంతున బాడుగకు తీసుకునేట్టు ఖరారు నామా వ్రాశి యిచ్చి నాడు ఖరారు నామా షరతులు యేమనగా ఆ యిల్లు తాను ఒక సంవత్సరము పెట్టుకొని ప్రతి నెల మొదటి తేదిన క్రమంగా బాడుగ చెల్లిస్తా ననిన్ని యెప్పుడయినా వాయిదా ప్రకారం బాడుగ యివ్వక పోయినా సంవత్సరము కాకముందు యిల్లు విడిచిపెట్టి పోయినా తగిన బాకీ చెప్పుకొని. నా రూకలు వసూ

లు చేసుకోవచ్చుననిన్ని వ్రాశి యిచ్చినాండు. అతడు తర్వాత నాలుగు నెలలకు బాడుగ చెల్లించినాండు గాని గడిచిన రెండు నెలలుగాం యేమిన్ని యివ్వలేదు యిప్పుడు అతడు యీంవూరు విడిచిపెట్టి తన వూరికి పోయి అక్కడ సాంగుబడి మూలంగాం జీవనం చేయవలెనని వున్నాడు..

అతను అట్లా చేసే యడల నాకాం సొమ్ము ఖర్చున్ను శ్రమన్ను లేకుండాం ఆరూంకలు వసూలు చేయడం అసాధ్యముగాం వుంటున్నది.

కాంబట్టి తాము సదరహీం ఖరాంరు పక్కాగాం చిత్తగించి యీంసంగతి తెలిసిన సాక్షులను దర్యాప్తు చేయించి నా బాడుగ పయికము నాకు ప్రతి వాది వల్ల తీశి యివ్వవలెనని ప్రార్థిస్తున్నాను.

౧౮౬౦ సంవత్సరం ఏప్రిలు ౫ తారీఖు

వేములుబుచ్చిరెడ్డి చేవ్రాలు.

FAC-SIMILES.

No. 91.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]

No. 92.

[illegible]

[illegible]

గనుక నాపేర [illegible] దివాణము

అయ్యుండె [illegible] లను నన్ను

విమర్శించి మళ్ళీ ధర్మశాస్త్ర తీర్పు చే

సి ధర్మప్రకారము నన్ను దాని

మీదట నన్ను నేను స్వాధీన పరచి లేక

[illegible] తీర్పు

[illegible] ప్రార్థిస్తు

న్నాను-

[illegible]

No. 93.

తీర్పు

[illegible] కోర్టు

[illegible]

[illegible]

[illegible]

1 [illegible]

[illegible]

యున్నకేసనసందసనాడినాలుగుపేం
డ్లకొండలు పిన్నిస్నితాలున దావ్రాలుచేశ
నాడు పయ్యాడు పేట్లకొత్తాపుపేరి
కిర్ల్పలు దావ్రాలు వేసేదిగాను న్న
యున్నావి స్నిత్ధలు ముక్కు పేతలకాలంశ
ములకోర్టు వాడు తిర్నానిం బాబలెన
న్ని ప్రతులగు కొంటున్నాడు - ప్రతి
వాడిన్ని యున్నటాన్న వాడికిద త్తోజ్తు
లు నేడదున యుండా నావారాలవడు
ప్రతిపిన్నప్పటిన్నిడే లపిత్తాదిప్ర
న్ని నారాయుడునాద్రాలుచెన్నదా
వాసు గురించ బడినేరన్ని చెప్పవల
శనదివేదమన్ని మెలదేటిప్రతి వాడిచెప్పి
నాడు - రెండోప్రతి వాదియుండా
వారాలవడుసు తాసే భువత్తేపరచు
కోరిపలు శనది ప్రస్తుత్తమేనులవరివు
త్రీయారావ్రాలున ముద్రవరంబాడు

డిటు తన దత్తు తండ్రి సదరు పొలము
ను తనస్వాధీనము చేసినా డని స్త్రీ తన
స్వాధీనములేకుండే పొలము లేనందున
తప్పెట్టు దసలునసరిత్తా గోపాలు తేదని
చెప్పినాడు - యిది కాదని కోర్టువా
ప్రతివాదివద్ద ముత్యైనది - నాగాలువు
గాలుందలికి సమాంధ్రానపడక యీ
కోర్టువారి వ్యాజ్యెమునుదాంలు
చేసినాము
మేము యితనితరఫు తీర్పునుపరి
శోధించినంతలో ప్రతివాది యొక్క
స్వాధీనమును గురించిన వహదంబడి కన్న
దత్తస్వామి వల్ల చెప్పుకొనుబడిన
ట్లు ఆగుపడుతున్నప్పట్టి పంచాయి
తివారి తీర్పు దుతత్తనుకా లుపరస్తు
న్నైతే ఆయనను కింది కోర్టువారి తీ
ర్పును రద్దుపరిచియుండావాంపలము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

No. 94.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

నిగులరించుకొనవే రివారుంగ పుస్తులవేలుల
నలన్నదస్తవేజులు లసలన్న పరిశో
ధించి నంతకల్లా ఖవాసు తేవలవలె
గావారిన్ని ఆతనితప్పుడున్న
కంఖంగా వాలంలూ పుండే ప్రతివా
దిప్పులువేలులూ ద్రుపత్రాలు నాగల
ఖడిచేసుకొని ప్రస్తేట్టు నప్పు పంటలూ
నాయిగౌ భాగాలు ప్రతివాదికి
యిచ్చి ప్రస్తేట్టు న్న అనుపడుతలు
స్థిరాష్టి వల్లుడ వారి ప్రతివాదిప్పు
లవేలులూ నివర్తి భాగమేలు లూత
నపశుప్పు లనలసాలాఖాయుగా
మెపినాగలు ఖడిపాలు వేలున కును
డులుగా ప్రత్యర్థి పలువేలుగా చేసి
నారు ఆయుష్యా కన్ను వారు అ
న్యాయస్థ సవులా ధానావలు వృత్తి కున్న
సంవత్సరములు వరకు పగా జరిగెను అయ

ప్పుడు ప్రతివాది తన వాలుఖులాకి

వాది పశువులనురాని వ్రాసి యిచ్చిర

గల తనగోడమీదు మన్ని చెల్లించని ప్రతి

ప్పలెవ్వరు న తెల తీరలు వ(మ్ము)డలు గలిగల

న్నిదగుతాం బట్టి తీర్మానం యిప్పుడు ప్రతాంత

ము జరగలెద్ది (ఆ)న్ని వాదుల తతువి

రోంధిలుగా అబాదని తీర్పు చేసినాము

గ- సాంబయ్య చేవ్రాలు

గ- శేషయ్య చేవ్రాలు

తా- రామయ్య చేవ్రాలు

వ- వెంకటాద్రి యిలయ్య చేవ్రాలు

రా- సుబ్బయ్య చేవ్రాలు

No. 95.

గుంటూరు జిల్లా సెషన్ ప్రాంతు

క్రిమినాల్ జడ్జిగారి సముఖాం

నకలు

గలదని సంఖ్యలు అప్పీలునే నామ:

అప్పీలువాది — అప్పీలుప్రతివాది

నాంగన్న — నరశిమ్హులు

గలంటూరు జిల్లాలోని [illegible] పేటవార

[illegible] నాడే గొరిపాం [illegible] లశిస్తు

[illegible] భూ [illegible] గలిపాంమున దావా

వాదితన ఖాతే తెలుసుందిప్రతివా

దితో [illegible] తెండూ [illegible] భూము

ప్రస్తుత్తున్న — అనుభవం [illegible] సహ్యం

తానిడు ప్రతివాదిరెలు సొన్న ప్రస్తుతు

న్న అయితే అతను అ[illegible]నే లనూ త

నపద్దా నలూబితే నేనే తెన్నిందియు తానూప్ర

తివాదితిపరెడు లను వృత్తి [illegible]

తెలన్స్తేట్లున్నావా [illegible] —

ప్రతివాదికోలం సహ్యరములుగా [illegible]

స [illegible] వాదియను [illegible] న్నట్టున్న —

అయితే సదరు [illegible] ప్రతివాదితే

మన్మ తిథి. అయనల్పుల్లు యిప్పు
డు ఆయీ [illegible] అత్యన్న తెల్లి
దేతీసుకొన్న ఋణమల్లు అందు
వల్ల వాండ్లు అనుసరపంటలా
భాగమునకు [illegible] నల్లి
వేసిన ఋణమల్లు యిందుకు
ప్రతివాది అభ్యంతరము ఋణమల్లు
ప్రతివాది చెప్పినాండు —

వాది ప్రతివాదికి-పంటలాభాంగ
మునకు యీ స్వవయత్నదనిన్ని అ వర్తిత్తేమ
యునయులదల ప్రతివాది-తమ్ముడి మాం
దవాంఛిదాం వాంతే వల్సి దనిన్ని-ది స్త్రీ [illegible]
మునసయితే యీ వాంరు తీర్మానవేసినాం
రికొండ్ల సుబ్బ మొదటి కొంరయి
తీర్చు నున్న మొదటవదు ప్రేతెప్పం తలూ

[illegible]

[illegible]

No. 96.

[illegible]

ఉదాహరణ

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ప్రతిపాదిత [illegible]
[illegible]
[illegible]
[illegible] – [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] దాన్ని [illegible]

చేసినాండ్లని చెప్పినాండు — ఆయా సంగతి

1922 సంవత్సరం జనవరి 14 తారీఖున వారి

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1922 సంవత్సరం జనవరి 24 తారీఖు —

[illegible]

[illegible]

No. 97.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

No. 98.

చిత్తూరుజిల్లాడిస్ట్రిక్టు
మునసబులుకరిణాల్లువారిసముఖానకు
చిత్తూరుతాలూకాలోచేరినవెంకటగిరికా
సరస్వతియ్యస్వామినేనిరాంబట్లసుబ్బరా
రులారవుండెబాలయ్యమీందదాఖలు
చేశినకంప్లెయింటు—

మాంవాంతఅయినరామన్నయ్య
వెంకటగిరిపూర్వంజమాందారులదయ.
వల్లవెంకటగిరిలోఇనాంభూమిని
సంపాదించిఅందులోవకసత్రమును
కట్టిజనులకుపయోగపడునట్లు
వసతిగావుంచివుండెను-యిట్లువుండగా
ప్రతివాదిబాలైయ్యనేసుబ్బారావులేకుం
డాంకుండారెదేశమునకుబోయియుండేదిక్కునే
చూచియాంసత్రమునుదుష్టులసత్రముల
నిన్నిదాన్నిధ్వంసింపచేయునట్లుసెలవు

లున్నట్టి వకీలుపై సదరహీం సత్రము నలువురు
యుండినాడు అంత్యేష్టునకు సంగతి తెలసి
గ్రామము నకు వచ్చి యుండగా సత్రమును
గురించి నీకు యేమి భాద్యత వున్నది అన్ని
అడుగునీకు తెలిసిన వారు యున్నారా వస్తే వేజు
లున్నవా అన్నిటికి పుష్య ఆ ఖాతాలు అత
నునకు సరి అయిన జవాబు చెప్పక నా
మీద వారెంటు చేసిదని చెప్పగా డొంక
వకీలు లోన వివరిస్తిరా గ్రాహ్యమైన దాని
లుచేసినాడు - కాబట్టి యీ సంగతి
వినీకి వ్రాసినాము కొనడు లేవు అని
సత్రము నలుగురు విచారించు సరి అయిన జవా
బ్బు తనకు తెలియనున్నది పెట్టిగా తెలిసు
కొని ప్రకటముగా తీర్పు చేయవలెను దిని శీఘ్రం
చెప్పకు వారి నిమిత్తం వ్రాసినాము
౧౮౭౨ సంవత్సరం మార్చి నెల తారీఖు
సామినేని రామస్వామి వ్రాలు

No. 99.

బళ్లారిజిల్లాశివిల్కోరట్టువారి

సముఖానకు —

సదరుజిల్లాలోచేరినకంట్లువిట్లు

కాంపాస్తుడలు నట్టిన్నార్ క్రాంప్రాసుకు

న్న అర్జీవిన్నపం —

నా గ్రామమువద్దనుండువయిండమువు

రుజ్జునిప్రావేశమైవది అందువలనరపింత

లు అష్టకవయునువదిలిపెట్టుదాన్నికిరాత్రి

స్వప్నముగాచేయుచున్నారు - అనే

కమాయున్ తమకులయింసంగతితాలిలయు

చెసుకొన్నప్పుడుకొయిందుస్వార్థముచే

కేవారిపేరులుచెప్పినప్పుడుకితాముయిం

సంగతినివిచారణచేసికొనరలు - యిందువ

లనయింక్షిబద్ధకార్యముయిందువాం

పలుమార్లుచేయుదవలునాకు అనేకులకు

ప్రతిస్నహానియిలుగలుతున్నది - యిండ్లన్న

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] } [illegible]
[illegible] }

No. 100.

[illegible]

[illegible]

[illegible]

[illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ప్రాలేలు నాల్లప్పు నల్లమే
ప్పిగావాడు తెప్పు లువనసాం కావలిస్తే
కవ్రైలు కాలుబెట్టు అయుష్యం దేవర
సు వెలుంచాలెబెప్పుబడ్డిదానికెదురుపెట్టనా
జూస్త్రీగారి నాం నల్గరాం వాలెనసద ౧
సరిగాం డు అని అప్పుడు నేను అతని
తో చెప్పినాను ఆ యింటి అ తడు
సంతృప్తపడక పోలేలు నాపై వరిసెల
లోకి నా వెంటపడి నసబెట్టు కాగితాలు
లోపల బొత్తి విడు నాం దాంట్లో లోపల
నాం [illegible] అప్పలు
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]